రోడ్లపైనే మురుగు నీరు



కమలాపూర్: మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాల వెనకాల మురుగు కాల్వలు లేక మురుగు నీరంతా రోడ్డుపై, రోడ్డు వెంట ప్రవహిస్తూ ఇళ్ల సమీపాల్లో నిలుస్తోంది. దీంతో భరించలేని దుర్గంధంతో పాటు దోమల వ్యాప్తి పెరిగిపోతోంది. వెంటనే మురుగు కాల్వలు నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9440715635

చిన్నారుల పొదుపు పాఠాలు

- చేతులు కలిపి శ్రీ గణేష్ బాలల పొదుపు సంఘం ఏర్పాటు
- ఆపదలో ఆదుకుంటున్న చిన్నమొత్తాల పొదుపు

SUNDAY Special

ధర్మసాగర్: వారంత మూడు నుంచి పద మూడేళ్లలోపు చిన్నారులు, ఒకే కాలనీ కావడంతో ఆటాపాటలతో పాటుతో రోజుగా వచ్చే డబ్బులను సైతం పొదుపు చేయాలని భావించారు. ఆలోచన వచ్చిందే తడవుగా కాలనీకి చెందిన ఒకరిద్దరు పెద్దల సహాయం తీసుకుని క్రమం తప్పకుండా పొదుపు చేస్తున్నారు. ఆపద సమయాల్లో తమతల్లిదండ్రులకు అప్పులిచ్చి ఆర్థికంగా అండగా ఉండే స్థాయికి ఎదిగారు. ధర్మసాగర్ బీసీ కాలనీకి చెందిన శ్రీ గణేష్ బాలల పొదుపు సంఘం చిన్నారులు. 2013 సంవత్సరంలో కాలనీకి చెందిన 20 మంది చిన్నారులు కలిసి రోజువారీగా క్రమంతప్పకుండా రూపాయి పొదుపు చేయాలనే నియమంతో సంఘాన్ని ఏర్పాటు చేసుకున్నారు. నాటి నుంచి క్రమం తప్పకుండా నగదు పొదుపు చేసుకుంటున్న చిన్నారుల డబ్బులు ఎక్కువ మొత్తం కావటంతో స్థానిక బ్యాంకులో అకౌంట్ ఒపెన్ చేసి దానిలో జమ చేశారు. ప్రస్తుతం వీరి పొదుపులు రూ. 90,000 అయ్యాయి. వారు పొదుపు చేసిన మొత్తం నుంచి ఆపద,ఇతర సమయాల్లో సంఘ సభ్యులైన వారి తల్లిదండ్రులకు రూ. 5,000 నుంచి 30,000 వరకు బ్యాంకు వడ్డీతో అప్పులను ఇస్తూ ఆదుకుంటున్నారు. తాము రోజువారీ ఖర్చులకు ఇచ్చే డబ్బులను క్రమం తప్పకుండా పొదుపు చేస్తూ తమకు అవసరమైన సమయంలో ఆర్థికావసరాలు తీరుస్తున్న చిన్నారులను తల్లిదండ్రులు అభినందిస్తున్నారు. వీరి స్ఫూర్తితో గ్రామంలో మరికొన్ని కాలనీల్లో ఇదే విధంగా పొదుపు చేసేందుకు బాలల పొదుపు సంఘాలు ముందుకు వస్తున్నాయి.



పొదుపు డబ్బులను అందిస్తున్న బాలల సంఘం చిన్నారులు

ఆస్పత్రి ఖర్చులకు ఉపయోగపడ్డాయి



నేను బాలల పొదుపు సంఘంలో పొదుపు చేస్తారు. కొన్ని నెలల క్రితం మా నాన్నకు ఆరోగ్యం బాగాలేకపోవటంతో ఆస్పత్రిలో చేరారు. అవసరం కోసం అప్పుడు సంఘం నుంచి రూ. 20,000 అప్పుగా తీసుకున్నాం. వాటిని తిరిగి అమ్మానాన్న చెల్లిస్తున్నారు. నేను యధావిధిగా పొదుపులు చేస్తున్నాను. – వెంగళ ప్రవళిక

మంద కృష్ణను వెంటనే విడుదల చేయాలి



కమలాపూర్: అర్ధనగ్న ప్రదర్శన చేస్తున్న నాయకులు



ధర్మసాగర్: నిరసన తెలుపుతున్న నాయకులు

కమలాపూర్: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగను వెంటనే విడుదల చేయాలని ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జి ఈర్ల కుమార్ డిమాండ్ చేశారు. మంద కృష్ణను అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ శనివారం కమలాపూర్ మండలంలోని లక్ష్మీపూర్ వద్ద పరకాల రహదారిపై అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదిగ ఉపకులంలో పుట్టిన డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి పదవీ అహంకారంతో ఉద్యమాన్ని అణిచివేయాలని కేసీఆర్ ప్రభుత్వానికి కొమ్ము కాస్తూ దళితులకు అన్యాయం చేస్తున్నాడని ఆరోపించారు. కేసీఆర్ దొర అహంకారాన్ని ప్రజలు గమనిస్తున్నారని, మమ్మల్ని ఎంత అణిచివేయాలని చూస్తే అంతగా ఉద్యమం తీవ్రతరమవుతుందన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ నాయకులు అంకిళ్ల రాజు, చెరిపెల్లి శ్రీనివాస్, చిలువేరు జగదీష్, నద్దునూరి ప్రసాద్, పుల్ల శ్రీనివాస్, నద్దునూరి కిరణ్, భద్రయ్య పాల్గొన్నారు.

మోకాళ్లపై నిలుచుని నిరసన..

ధర్మసాగర్: మంద కృష్ణమాదిగ అరెస్ట్ నిరసిస్తూ శనివారం మండలం కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మోకాళ్లపై నిలుచుని నిరసన వ్యక్తం చేశారు. అనంతరం రవీందర్ మాటాడుతూ వర్గీకరణపై ప్రజాస్వామ్యయుతంగా పోరాటం చేస్తున్న మంద కృష్ణమాదిగపై ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు గంగారపు శ్రీనివాస్, మండల అధ్యక్షుడు బొడ్డు భరత్, ఆనంద్‌మోహన్, కాంత్రిరణదేవ్, విశాల్, సుమన్, అరుణ్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్కతుర్తిలో గోశాల సేవా కేంద్రం ప్రారంభం



ఎల్కతుర్తి: మండల కేంద్రంలో మల్లన్న గోశాల సేవా కేంద్రం శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలంగాణ గోశాల అధ్యక్షుడు మహేష్ అగర్వాల్ హాజరై గోవును పూజించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గోవులను ప్రతీ ఒక్కరూ గోమాతగా పూజించాలన్నారు. గోవుల వధను ప్రోత్సహించకూడదన్నారు. గోవులు ఇళ్లలో ఉంటే అనారోగ్యాలు దరి చేరవని చెప్పారు. గోశాల కమిటీకి అధ్యక్షుడిగా ముద్రబోయిన గణేష్‌ను నియమించి బాధ్యతలు అప్పగించినట్లు వివరించారు. సర్పంచ్ గోల్లె మాధవిమహేందర్, ఎంపీటీసీ మునిగడుప లావణ్యశేషగిరి, వార్డు సభ్యుడు శీలం అనిల్‌కుమార్, గోశాల జనగామ జిల్లా అధ్యక్షుడు గణేష్, నందిని పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

టీమాస్ ఫోరంలో భాగస్వామ్యం కావాలి

ధర్మసాగర్: తెలంగాణ సామాజిక ప్రజాసంఘాల ఐక్యవేదికలో అన్ని వర్గాల ప్రజలు భాగస్వామ్యం కావాలని సంఘం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యుడు టి.స్కైలాబ్‌బాబు కోరారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 93శాతం ఉన్న ఎస్సీ, ఎస్సీ, బీసీ, మైనార్టీలు ఇప్పటికి అణగారిన వర్గాలుగా ఉంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దళితులకు మూడెకరాల భూమి, డబుల్‌బెడ్‌రూం ఇళ్ళ నిర్మాణాలు ఇప్పటి వరకు అమలుకు నోచుకోలేదన్నారు. బీసీ, మైనార్టీ సబ్‌ప్లాన్‌లకు చట్టబద్ధత కల్పించాలన్నారు. కార్యక్రమంలో టీమాస్ ఫోరం జిల్లా నాయకుడు జి.ప్రభాకర్ రెడ్డి, చిలుక రాఘవులు, ఎం.సురేష్, కొట్టె సుధాకర్, నక్క సురేష్, గాజె కుమారస్వామి, ఐలయ్య, రాంచందర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఈజీఎస్ సామాజిక తనిఖీ ప్రజావేదిక



ఈజీఎస్ గ్రామసభల నివేదిక చదివి వినిపిస్తున్న డీఆర్పీలు

కమలాపూర్: స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో శనివారం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పదో విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా కమలాపూర్ మండల వ్యాప్తంగా డిసెంబర్ 1, 2016 నుంచి అక్టోబర్ 31, 2017 వరకు జరిగిన రూ.2,81,55,288 విలువైన పనులకు సామాజిక తనిఖీ గ్రామసభల నివేదికలు చదివి వినిపించారు. ప్రజావేదిక కార్యక్రమం రాత్రి వరకు కొనసాగింది. కార్యక్రమంలో డీఆర్డీఓ తౌటం రాము, జిల్లా విజిలెన్స్ అధికారి ఎస్.శ్రీనివాస్, స్టేట్ టీం మానిటర్ వేణు, క్వాలిటీ కంట్రోల్ అధికారి సుధాకర్, స్టేట్ రిసోర్స్ పర్సన్ వెంకటేశం, ఎంపీపీ లక్ష్మణ్‌రావు, జెడ్పీటీసీ సభ్యుడు నవీన్‌కుమార్, ఎంపీడీఓ పద్మావతి, ఏపీఓ రమేష్, డీఆర్పీలు, వీఎస్ఏలు, ఎఫ్ఏఎస్‌లు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

కోతుల బెడద అరికట్టాలి



కమలాపూర్: అంబాల తాటి వనంలో కోతుల బెడద రోజు రోజుకు పెరిగిపోతోంది. గుంపులు గుంపులుగా వస్తున్న కోతులు తాటి చెట్లపైకెక్కి కల్లు కుండలు ధ్వంసం చేస్తున్నాయి. కల్లు కుండలను ఎన్ని సార్లు సరిచేసినా ఫలితం లేకుండా పోతుంది. దీంతో గీత కార్మికుల జీవనోపాధి దెబ్బతింటోంది. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి వెంటనే కోతుల బెడద అరికట్టాలె.– జనగాని ప్రభాకర్

వెండితెర



మాతంగి
అన్నపూర్ణ థియేటర్
(ముల్కనూర్)

మాతంగి
సారథి కళామందిర్
(కమలాపూర్)

ఆహ్లాదకరం.. పాఠశాల ఆవరణ

కమలాపూర్: మండలంలోని కన్నూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణ ప్రకృతి ఒడిని తలపిస్తూ పచ్చని చెట్లతో కళకళలాడుతోంది. ఇక్కడ చదువుకునే విద్యార్థులు తరగతి గదుల్లో కన్నా ఆహ్లాదకరమైన వాతావరణంలో చల్లదనాని చ్చే చెట్ల కిందే చదువుకోవడానికి ఎక్కువ ఇష్టపడుతున్నారు. పాఠశాల నిర్మాణ సమయంలో పాఠశాల ఆవరణలో మొక్కలు వరుసగా నాటారు. వేసవి కాలంలో గ్రామ యువకులు, చిన్నారులు చెట్ల నీడన హాయిగా ఆటలాడుకుంటూ సేదతీరుతున్నారు.



నిట్ విద్యార్థుల ఎన్ఎస్ఎస్ శిబిరం



మొక్క నాటుతున్న నిట్ విద్యార్థులు

కమలాపూర్: మండలంలోని మర్రిపల్లిగూడెంలో వరంగల్ నిట్ ఆధ్వర్యంలో 60 మంది విద్యార్థులతో ఎన్ఎస్ఎస్ శిబిరం శనివారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా స్థానిక ఉన్నత పాఠశాల విద్యార్థులకు కెరీర్ గైడెన్స్, ప్రథమ చికిత్స, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలపై అవగాహన కల్పించారు. పాఠశాల విద్యార్థులతో చెత్తకుండీలు తయారు చేయించారు. అనంతరం నిట్ విద్యార్థులు బృందాలుగా విడిపోయి గ్రామంలో పర్యటించి మురుగు నీటి నిల్వలపై బ్లీచింగ్ పౌడర్ చల్లి గ్రామస్తులకు బ్లీచింగ్ పౌడర్ పంపిణీ చేశారు. గ్రామంలో పలు చోట్ల మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో నిట్ ప్రొఫెసర్ వెంకటేశ్వర్లు, ఇన్‌చార్జి హెచ్‌ఎం రామకృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ



ఎల్కతుర్తి: దండేపల్లిలో ..



ధర్మసాగర్: ఆవిష్కరిస్తున్న ఎంఈఓ సాయిబాబు



ధర్మసాగర్: ఆవిష్కరిస్తున్న తహసీల్దార్



కమలాపూర్: ఆవిష్కరిస్తున్న ప్రజా ప్రతినిధులు

ఎల్కతుర్తి: మండలంలోని సూరారం, దండేపల్లి గ్రామాల్లో ఐసీడీఎస్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను శనివారం ఆర్వో అధికారిని కమురిన్నీషా బేగం, ఎంపీపీ తంగెడ శాలిణి, ఎంపీడీఓ పొత్తూరి ఇందుమతి, సీడీపీఓ సులోచన, సూపర్ వైజర్ అనంతలక్ష్ములు ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు మేకల కనుకలక్ష్మి, చిర్ర కొమురెల్లి చిన్నారులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పీఆర్టీయూ డైరీ ఆవిష్కరణ

ధర్మసాగర్: ప్రొగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ నూతన డైరీ, క్యాలెండర్లను శనివారం ధర్మసాగర్ ఎమ్మార్సీ కార్యాలయ ఆవరణలో ఆ సంఘం నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ధర్మసాగర్ ఎంఈవో ముంజ సాయిబాబు, బాలికల హైస్కూల్ హెచ్‌ఎం.తులసీరత్నం, పీఆర్టీయూ మండల అధ్యక్షుడు మార్త శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బి.శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర బాధ్యులు అబ్దుల్ గఫార్, పురుషోత్తంరెడ్డి, పి.కిషన్‌రావు, ఎం.మధుకర్ రెడ్డి, మల్లికార్జున్, గ్రేసి తదితరులు పాల్గొన్నారు.

టీపీయూఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ.....

స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తెలంగాణ ప్రాంతీయ ఉపాధ్యాయ సంఘం నూతన క్యాలెండర్‌ను తహసీల్దార్ బండి నాగేశ్వర్‌రావు ఆవిష్కరించారు. టీయూపీఎస్ జిల్లా అధ్యక్షుడు పిన్నింటి బాలాజీరావు, ప్రధాన కార్యదర్శి సంజీవ, జిల్లా బాధ్యులు సీహెచ్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

కమిటీ సిఫార్సులు లోప భూయిష్టం

కమలాపూర్: ఫీజుల నియంత్రణపై ప్రొఫెసర్ తిరుపతిరావు కమిటీ సిఫార్సులు లోప భూయిష్టంగా ఉన్నాయని డీటీఎఫ్ వరంగల్ అర్బన్ జిల్లా అధ్యక్షుడు సంజీవరావు ఆరోపించారు. కమలాపూర్‌లో డీటీఎఫ్ 2018 సంవత్సర డైరీలు, క్యాలెండర్లను ఎంపీపీ లక్ష్మణ్‌రావు, జెడ్పీటీసీ సభ్యుడు నవీన్‌కుమార్, ఎంఈఓ రాంకిషన్‌రాజు, సర్పంచ్ సమ్మయ్యలతో కలిసి శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో డీటీఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టి.శ్రీనివాస్, టి.శ్రీనాథ్, జిల్లా ఉపాధ్యక్షులు అంజనీదేవి, జయప్రకాష్, మండల కమిటీ బాధ్యులు పీడబ్ల్యూసీ పవన్‌కుమార్, సదాశివుడు, సురేందర్, రఘు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

మామిడి పిందె,పూత దశలో సస్య రక్షణ

వేణుగోపాల్, కేవీకే శాస్త్రవేత్త, కమలాపూర్



కమలాపూర్:

ప్రశ్న: మన రాష్ట్రంలో సాగుకు అనువైన మామిడి రకాలు ఏవి?

జవాబు: మన రాష్ట్రంలో సాగుకు అనుకూలమైన రకాలు ఆరు ఉన్నాయి. అందులో కోత రకాల్లో బంగినపల్లి, తోతాపురి, హిమాయత్, సువర్ణరేఖ, కేసర్, రసం రకాల్లో చిన్నరసం, పెద్దరసం, చెరుకురసం, నవనీతం, కాజు, కొత్తపల్లి కొబ్బరి, పంచదార కలశ, ఊరగాయ రకాల్లో జలాబ్, అమిని, సువర్ణ రేఖ, చిన్నరసం, తంబువ, పునాస రకాల్లో చిరుతపూడి గోవా, రాయల్ స్పెషల్, బొబ్బిలి పునాస, తంబువ, బారమసి, కచ్చా మీఠా రకాల్లో ఎలమందుల తియ్యమామిడి, నూజివీడు తియ్యమామిడి, పేఊట తియ్యమామిడి, కచ్చా మీఠా, పొట్టి రకాల్లో మంజీరా, మహమూదా, వికారాబాద్ ఉన్నాయి.

ప్రశ్న: మామిడిలో అధిక దిగుబడులు సాధించడానికి రైతులు ఏయే పద్ధతులు పాటించాలి?

జవాబు: మామిడిలో అధిక దిగుబడులు సాధించడానికి కొమ్మ కత్తిరింపులు, సమగ్ర ఎరువుల యాజమాన్యం, నీటి యాజమాన్యం, చీడ పీడల యాజమాన్య పద్ధతులు పాటించాలి.

ప్రశ్న: ప్రస్తుత పరిస్థితుల్లో మామిడి పంటలను ఆశించే తెగుళ్ల, వాటి నివారణ పద్ధతులు ఏమిటి?

జవాబు: ప్రస్తుత పరిస్థితుల్లో (డిసెంబర్, జనవరి నెలల్లో) మామిడి పంటను బూడిద తెగులు, ఆకుమచ్చ తెగులు, తేనేమంచు పురుగులు ఆశిస్తాయి. బూడిద తెగులు నివారణకు లీటరు నీటికి 3 గ్రాముల నీటిలో కరిగే గంధకమును కలిపి పిచికారీ చేయాలి. పూత దశలో ఎక్కువగా కనిపిస్తే లీటరు నీటికి 2 ఎంఎల్ హెక్సాకొనజోల్ కలిపి పూత కాడలు తడిసేలా పిచికారీ చేయాలి.

ప్రశ్న: ఆకుమచ్చ తెగులు నివారణకు ఎలాంటి చర్యలు తీసుకోవాలి?

జవాబు: ఆకుమచ్చ తెగులు నివారణకు లీటరు నీటిలో 3 గ్రాముల కాపర్ ఆక్సీ క్లోరైడ్ కలిపి పిచికారీ చేయాలి. తేనెమంచు పురుగు నివారణకు పూ మొగ్గలు రాకముందే డిసెంబర్, జనవరిలో లీటరు నీటిలో 1.5 ఎంఎల్ ప్రొఫెనోఫాస్ కలిపి పిచికారీ చేయాలి. పూ మొగ్గ దశలో లీటరు నీటిలో 0.25 ఎంఎల్ ఇమిడాక్లోప్రిడ్ కలిపి చెట్టు లోపల అన్ని భాగాలు, చెట్టు పూర్తిగా తడిసేలా పిచికారీ చేయాలి. పచ్చి పూత దశలో లీటరు నీటిలో 2 ఎంఎల్ డైమిథోయేట్ లేదా 1.6 ఎంఎల్ మోనోక్రోటోఫాస్ కలిపి పిచికారీ చేయాలి. నల్ల పూత దశలో లీటరు నీటిలో 1 ఎంఎల్ ఫాస్ఫామిడాన్ లేదా 2 ఎంఎల్ డైమిథోయేట్ లేదా 1 గ్రాము ఎసిఫేట్ కలిపి పిచికారీ చేయాలి.

కరెంట్ స్తంభాన్ని ఢీ కొన్న భారీ వాహనం

- త్రుటిలో తప్పిన ప్రమాదం



ఢీ కొనడంతో విరిపోయిన విద్యుత్ స్తంభం

ధర్మసాగర్: కరెంట్ స్థంభాన్ని ఓ భారీ వాహనం ఢీ కొనడటంతో వాహన డ్రైవర్‌తో పాటు, సహాయకులకు తృటిలో ప్రమాదం తప్పిన ఘటన మండల కేంద్రంలో శుక్రవారం రాత్రి జరిగింది. మండలం కేంద్రంలో జరుగుతున్న అభివృద్ధి పనుల కోసం మడికొండ వైపు నుంచి ధర్మసాగర్ రిజర్వాయర్ పైపుకు వెళుతున్న భారీ క్రెయిన్ వాహనం స్థానిక బాలికల హైస్కూల్ సమీంలో మెయిన్‌రోడ్డు పక్కనున్న విద్యుత్ స్థంభాన్ని వాహన వెనుక ప్రాంతం బలంగా ఢీ కొట్టింది. దీంతో కరెంట్ స్తంభాన్ని విరిగిపోయి వైర్లు వాహనంపైన పడటంతో పాటు, మరో స్తంభాన్ని పైపు కనెక్షన్ ఉన్న విద్యుత్ తీగలు కూడా రోడ్డుకు అడ్డంగా పడిపోయాయి. ఈ ఘటన జరుగుతున్నంత సేపు కరెంట్ సరఫరా ఉండటంతో శబ్దానికి బయటకు వచ్చి కాలనీ వాసులు భయభ్రాంతులకు గురయ్యారు. వాహనం పైనున్న వారు ఒక్కరిసారిగా కిందకు దూకి బయటపడ్డారు. స్థానికులు సబ్‌స్టేషన్‌కు ఫోన్ చేయటంతో విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. ఈ ఘటనతో ఆదివారం ఉదయం ధర్మసాగర్ మెయిన్‌రోడ్‌పై వాహానాల రాకపోకలు నిలిచిపోవటంతో పాటు, బస్టాండ్ ఏరియాలో రోజంతా విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. గ్రామం మీదుగా నిత్యం భారీ వాహనాలు ఇష్టారీతిన రాకపోకలు కొనసాగుతుండటంతో ఇటువంటి ఘటనలు పరిపాటిగా మారి స్థానికులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారుల స్పందించి గ్రామం మీదుగా వస్తున్న భారీ వాహనాల రాకపోకలకు అడ్డుకట్ట వేయాలని స్థానికులు కోరుతున్నారు.

బీసీ ‘ఈ’ గ్రూపులో చేర్చాలి



ఎంపీడీఓకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

కమలాపూర్: ముస్లిం నూర్ బాషా దూదేకులను బీసీ ‘బీ’ నుంచి బీసీ ‘డీ’లో చేర్చాలని ముస్లిం నూర్ బాషా దూదేకుల సంక్షేమ సంఘం నాయకులు కోరారు. ఈ మేరకు స్థానిక తహసీల్దార్ సత్యనారాయణ యాదవ్, ఎంపీడీఓ పద్మావతికి శనివారం వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 5 వేల జనాభా, 2930 ఓట్లు కలిగి ఉన్న తాము ఎలాంటి అభివృద్ధికి నోచుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు మమ్మల్ని గుర్తించి మాకు ఆర్థిక, సామాజిక న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రమేష్‌గౌడ్, ముస్లిం నూర్‌భాషా దూదేకుల సంక్షేమ సంఘం జిల్లా కో ఆర్డినేటర్ సఫియా, మండల అధ్యక్షుడు మహ్మద్ రజాక్, నాయకులు మహ్మద్ హఫీజ్, మహ్మద్ అక్బర్, రజియా, ముస్తఫా, కుత్బోద్దీన్, ఖాసీం, సర్వర్, షఫీ, రాజ్‌మహ్మద్, వాజీద్, రఫీ, చోటేమియా, రజాక్, మహ్మద్ గౌస్ పాల్గొన్నారు.

• వరంగల్/దేశాయిపేట : 9705346410
• వరంగల్ లీగల్ : 9603906780
• వరంగల్ అర్బన్/చౌరస్తా : 9849432144
• కాశిబుగ్గ/వరంగల్ సిటీ : 9705346424 • రైల్వేగేట్/ కరీమాబాద్ : 9705346417
• ఖిలా వరంగల్ : 9849248535, • ఎంజీఎం/రామన్నపేట : 9704458273
• ఐనవోలు : 9705346384

మా డివిజన్.. మా సమస్యలు


డ్రెయినేజీని పరిశీలిస్తున్న కార్పొరేటర్ రజిత

కరీమాబాద్: వరంగల్ మహానగ పాలక సంస్థ పరిధిలోని అండర్ రైల్వేగేట్ కరీమాబాద్‌కు చెందిన 21వ డివిజన్‌లో ఎక్కువగా పేద, మధ్య తరగతి, రోజూ వారి కూలీలు, బీడీ కార్మికులు, గుమాస్తాలు నివసిస్తుంటారు. డివిజన్‌లో మొత్తం 15 వేల జనాభా, 11,400 ఓటర్లున్నారు. ఈ డివిజన్ ఈమధ్యే కొంత అభివృద్ధి పథంలో పయనిస్తోంది. డివిజన్ ప్రజలు కూడా తమ సమస్యలను ఎప్పటికప్పుడు ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నారు.

ప్రధాన సమస్యలు ఇవే..

- డివిజన్‌లోని 634 మంది బీడీ కార్మికులు పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకున్నారు. వారికి ఇంకా పింఛన్ మంజూరు కాలేదు.
- పందులు, కుక్కల సమస్యతో స్థానిక గృహవాసులు అవస్థలు పడుతున్నారు.
- తాగునీరు.. పారిశుద్ధ్య సమస్య తీవ్రంగా ఉంది.
- కాశికుంట, నానమియాతోట, కామునిపెంట ప్రాంతాల్లో రోడ్లు, డ్రెయినేజీలు లేక స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.
- నల్లా కనెక్షన్ల కోసం రోడ్డును తవ్వి అలాగే వదిలేయడంతో గుంతలు పడి వాహన చోదకులకు ఇబ్బందిగా మారింది.
- వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకున్న వారికి ఇంకా కొందరికి బిల్లులు రాలేదు.

రూ.3 కోట్లతో అభివృద్ధి పనులు



కార్పొరేటర్‌గా నేను ఎన్నికైన నాటి నుంచి.. నేటి వరకు రోడ్లు, డ్రెయిన్స్, కమ్యూనిటీహాళ్లు, శ్మశానవాటికల అభివృద్ధి కోసం రూ.3 కోట్లతో పనులు జరిపించాను. 100 శాతం ఓడీఎఫ్ అయ్యేలా చేశాను. ఇంకా నాలుగు శ్మశాన వాటికలను అభివృద్ధి చేయాల్సి ఉంది. అలాగే ఉర్సుగుట్ట ప్రాంతాన్ని స్మార్ట్‌సిటీలో భాగంగా అభివృద్ధి చేయడంతో పాటు ఉర్సు చెరువు, గుట్టపైన ఉన్న శ్రీగోదా రంగనాథ ఆలయాన్ని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాల్సి ఉంది.

– మేడిది రజిత, కార్పొరేటర్, 21వ డివిజన్

'స్వచ్ఛ' సంకల్పకులు

- ఆరోగ్య సమాజ నిర్మాణానికి ప్రచారం
- 15 రోజులకోసారి వాడల్లో సేవలు
- మన్ననలు అందుకుంటున్న కరీమాబాద్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు


చెత్త బుట్టలను పంపిణీ చేస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు (ఇన్‌సెట్‌లో) చెత్త ఊడుస్తున్న దృశ్యం



కరీమాబాద్: 'ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం.. దేశాభివృద్ధికి మూలం' అనే నినాదంతో ముందుకు సాగుతున్నారు.. నగరంలోని కరీమాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు. జాతిపిత మహాత్ముడి ఆశయ సాధనే ధ్యేయంగా స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని ప్రతి 15 రోజులకోసారి పాఠశాల సమీపంలోని పలు కాలనీలు, వాడల్లో నిర్వహిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. ప్రజలు కూడా విద్యార్థులిచ్చే సూచనలను పాటిస్తున్నారు. ఇందుకు ప్రధానోపాధ్యాయులు ఉపాకర్‌రెడ్డి, ఎన్‌సీసీ కేర్ టేకర్ శోభారాణి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కార్పొరేటర్ ఎంతో సహకరిస్తున్నారు.

వాడవాడలా అవగాహన..

పాఠశాల విద్యార్థులు స్వచ్ఛ పక్వాడాలో భాగంగా 15 రోజులకోసారి సమీపంలోని నానమియాతోట, డీకే నగర్, బీఆర్ నగర్, రాజీవ్‌నగర్ కాలనీ, బీరన్నకుంట తదితర ప్రాంతాల్లోని వాడల్లో చెత్తాచెదారం లేకుండా రోడ్లు, డ్రెయినేజీలు శుభ్రంచేయడం, పరిసరాల పరిశుభ్రత, బహిరంగ మల మూత్ర విసర్జన వల్ల కలిగే సమస్యల గురించి వివరిస్తున్నారు. తడిపొడి చెత్త డబ్బాల వినియోగం, సేవ్ వాటర్, సేవ్ విద్యుత్‌తో పాటు రోడ్డు భద్రతపై కూడా విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రజల్లో చైతన్యం కలిగిస్తున్నారు.

ఆరోగ్యవంతమైన సమాజం కోసం..



మన చుట్టూ ఉన్న పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే మనం అరోగ్యంగా ఉంటామని ప్రజలకు చెబుతూ వారిలో చైతన్యం కలిగిస్తున్నాం. బాధ్యతగా అందరూ పరిశుభ్రతపై శ్రద్ధ తీసుకునేలా గుర్తు చేస్తున్నాం.

– కె.అంబిక, విద్యార్థిని

SUNDAY Special

పదిహేను రోజులకోసారి..



మేం చదువుతో పాటు సమీప కాలనీలో 15 రోజులకోసారి సేవా కార్యక్రమాలు చేస్తున్నాం. కాలనీవాసులు కూడా మేం చెప్పే ప్రతి మాటను వింటూ పాటిస్తున్నారు. ఉపాధ్యాయులు మమ్మల్ని ఎంతో ప్రోత్సహిస్తున్నారు.

– ఎస్.సౌజన్య, విద్యార్థిని

బాధ్యతను గుర్తు చేస్తున్నాం..



విద్యార్థులకు బయట ప్రపంచం తీరును పరిచయం చేస్తున్నాం. ప్రజలకు మంచి విషయాలపై అవగాహన పెంచేలా విద్యార్థులను ప్రోత్సహిస్తున్నాం. ప్రజలకు వారి సామాజిక బాధ్యతను గుర్తు చేసి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నాం.

– ఉపాకర్‌రెడ్డి, హెచ్‌ఎం, కరీమాబాద్ ప్రభుత్వ పాఠశాల

విద్యార్థుల ద్వారా చైతన్యం..



ప్రజల్లో చైతన్యం కలిగించడానికి పాఠశాలలోని విద్యార్థులు, ఎన్‌సీసీ కేడెట్స్‌తో వాడవాడలా స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. ఆరోగ్యంతో పాటు వాటర్, విద్యుత్ ఆదా, రోడ్డు భద్రతపై అవగాహన కలిగిస్తున్నారు.

– శోభారాణి, ఎన్‌సీసీ కేర్ టేకర్

కోటలో పర్యాటకుల సందడి..

ఖిలా వరంగల్: చారిత్రక ఖిలావరంగల్ కోటకు శనివారం పెద్దసంఖ్యలో సంఖ్యలో పర్యాటకులు తరలివచ్చారు. దీంతో మధ్యకోట శిల్పాల ప్రాంగణం కిటకిటలాడింది. కోటలోని స్వయంభు శ్రీశంభులింగేశ్వరస్వామి ఆలయం, ఖుష్‌మాహల్, రాతి మట్టి కోట కట్టడాలు, ఏకశిలగుట్ట అందాలను తిలకించారు.



PUBLIC DEMAND



నిధులు దుర్వినియోగం కాకుండా చూడాలి

న్యూశాయంపేట: నగరానికి కేంద్రం మంజూరీ చేసిన స్మార్ట్‌సిటీ నిధులను సరైన రీతిలో ఖర్చు చేయాలి. కేంద్రం అందించిన అమృత్ నిధుల ద్వారా నగరంలో ప్రతీ ఇంటికి నల్లా ద్వారా సురక్షిత తాగు నీటిని అందిచేందుకు కార్పొరేషన్ అధికారులు చర్యలు తీసుకొని నిధులు దుర్వినియోగం కాకుండా చూడాలి.

– బండి సాంబయ్యయాదవ్, మామునూరు

రోడ్డు వెడల్పు పనులు చేపట్టాలి

న్యూశాయంపేట: ఖమ్మం–తిమ్మాపూర్ వరకు రోడ్డు వెడల్పు పనులు చేపట్టాలి. సెంట్రల్ లైటింగ్ పనులు చేపట్టి వీధిలైట్లు ఏర్పాటుచేయాలి. ఈదారి వెంబడి ఐదు గ్రామాల ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. కావున రహదారి వెంబడి అక్కడక్కడ స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటుచేయాలి. తిమ్మాపూర్‌లో పీహెచ్‌సీ, జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలి.

– ఎండీ.సర్వర్‌హుస్సేన్, తిమ్మాపూర్



మంత్రి హరీష్‌రావు సభకు భారీగా తరలిరావాలి

కరీమాబాద్: వరంగల్ అండర్ బ్రిడ్జి వద్ద ఈనెల 13న ఆర్‌యూబీ శంకుస్థాపన కోసం వస్తున్న మంత్రి హరీష్‌రావుకు స్వాగతం పలకడంతో పాటు.. అక్కడే నిర్వహిస్తున్న సభకు వేలాదిగా తరలిరావాలని టీఆర్‌ఎస్ నాయకుడు నల్గొండ రమేష్ కోరారు.

జర్నలిస్టుల కమ్యూనిటీహాల్ పరిశీలన

కాశిబుగ్గ: వరంగల్ 9వ డివిజన్ పండ్ల మార్కెట్ సమీపంలోని మార్కెట్ స్థలంలో నిర్మాణమవుతున్న తూర్పు జర్నలిస్టుల కమ్యునిటీ హాల్ భవనాన్ని శనివారం మార్కెట్ చైర్మన్ కొంపెల్లి ధర్మరాజు, కార్యదర్శి నిర్మల సందర్శించారు. భవన సందర్శన కోసం ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు వస్తున్నాడనే సమాచారంతో భవన పరిశీలనకు వచ్చినట్లు వారు తెలిపారు.

‘కొండా’ను కలిసిన దసరా కమిటీ బాధ్యులు

కరీమాబాద్: నగరంలోని ఉర్సు, కరీమాబాద్ దసరా ఉత్సవ కమిటీ బాధ్యులు శనివారం ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావును కలిశారు. ఉర్సు రంగలీల మైదానానికి ఎదురుగా ఉన్న ఖాళీ స్థలాన్ని కొనుగోలు చేయించి ఉత్సవాల కోసం అప్పగించాలని కోరారు. కమిటీ బాధ్యులు వెంకటస్వామి, కుమారస్వామి, వెంకన్న, సంజయ్‌బాబు ఉన్నారు.

ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలి

ఖిలా వరంగల్: ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని గ్రేటర్ పౌర సంఘాల జేఏసీ అర్బన్ జిల్లా కన్వీనర్ శరత్‌బాబు డిమాండ్‌చేశారు. శనివారం వరంగల్ 18వ డివిజన్ పరిధి స్టేషన్ రోడ్డులోని గాంధీ విగ్రహం వద్ద నిజామాబాద్ జిల్లాలో ఇసుకాసురుల ధన దాహానికి బలైన సాయిలు సంతాప సభను నిర్వహించారు. సాయిలు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి శరత్‌బాబు మాట్లాడారు. ప్రభుత్వ స్పందించి ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలన్నారు. కార్యక్రమంలో బాలుగౌడ్, దుర్గయ్య, సుదర్శన్, రాజు, చిరంజీవి, చంద్రశేఖర్, శివ పాల్గొన్నారు.

ఉద్యమకారుల సంక్షేమానికి కృషి చేయాలని వినతి

రామన్నపేట: రాష్ట్ర సాధన ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారుల సంక్షేమానికి చర్యలు తీసుకోవాలని శనివారం తెలంగాణ ఉద్యమకారుల సంఘం కన్వీనర్ మరుపల్లి రవి ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్‌కు వినతి సమర్పించారు. శనివారం వరంగల్ రంగంపేటకు విచ్చేసిన ఎమ్మెల్యేకు ఉద్యమకారులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. ఉద్యమకారులను నెలకు రూ.10 వేల పెన్షన్, రూ.10 లక్షల సబ్సిడీ రుణాలు, ప్రతి ఉద్యమకారుడి కుటుంబాల్లో అర్హత కలిగిన ఒక్కరికి ప్రభుత్వ ఉద్యోగం ఇప్పించాలని కోరారు. చంద్రమోహన్, రహీమున్నీసా బేగం, రాజశేఖర్, నెల్సన్, సోమేశ్వర్, రవి పాల్గొన్నారు.

టీఎన్జీవోస్ వరంగల్ యూనిట్ అధ్యక్షుడిగా లక్ష్మీప్రసాద్

ఎంజీఎం: టీఎన్జీవోస్ వరంగల్ యూనిట్ అధ్యక్షుడిగా ఎంజీఎం ఆస్పత్రి సీనియర్ అసిస్టెంట్ లక్ష్మీప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికైనవారికి టీజీవోస్ జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్‌రావు ఉత్తర్వుల పత్రాలను అందజేశారు. తన ఎన్నికకు సహకరించిన సెంట్రల్ యూనియన్ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి రాజేందర్, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు రాజేష్‌కుమార్‌కు లక్ష్మీప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు.

టీఎన్జీవోస్ ఖిలా వరంగల్ యూనిట్ ఎన్నిక

హన్మకొండ అర్బన్: టీఎన్జీవోస్ ఖిలా వరంగల్ యూనిట్ నూతన కమిటీని శనివారం కలెక్టరేట్‌లో ఎన్నుకున్నారు. యూనిట్ అధ్యక్షుడిగా ఎస్‌వీ.రామకృష్ణారెడ్డి, కార్యదర్శిగా జె.భాస్కర్, సంయుక్త కార్యదర్శిగా గడ్డం రమాదేవి, ఉపాధ్యక్షుడిగా జి.సదయ్య, కార్యనిర్వాహక కార్యదర్శిగా శ్యాంకుమార్, ప్రచార కార్యదర్శిగా మహేందర్, కార్యవర్గ సభ్యులుగా పి.దీపక్, సరస్వతిని ఎన్నుకున్నారు.

టీఎన్జీవోస్ ఎన్నికల్లో మార్కెటింగ్ శాఖకు ప్రాధాన్యం

వరంగల్ సిటీ: టీఎన్‌జీవోస్ ఎన్నికల్లో ఈసారి మార్కెటింగ్ శాఖకు తగిన ప్రాధాన్యం కల్పించారు. కలెక్టర్ కార్యాలయంలో శనివారం జరిగిన టీఎన్‌జీవోస్ ఖిలావరంగల్ యూనిట్ ఎన్నికల్లో వరంగల్ మార్కెట్ సూపర్‌వైజర్ జన్నుభాస్కర్ ప్రధాన కార్యదర్శిగా, పల్లి, పసుపు యార్డులో పనిచేస్తున్న సాంబరాజు శివానందం ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. మార్కెటింగ్ శాఖ ఉద్యోగులకు ప్రాధాన్యం ఇవ్వడంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు.

పశువుల ఆస్పత్రిలో పాము

కరీమాబాద్: నగరంలోని రంగశాయిపేట ప్రాథమిక పశువైద్యశాలలో శనివారం మధ్యాహ్నం పాము కలకలం సృష్టించింది. ఆస్పత్రి గదిలోకి విరిగిన కిటికీ నుంచి వచ్చిన పాము స్టోర్ రూమ్‌లోకి చేరిందని డాక్టర్ మాలతి తెలిపారు. శంభునిపేటకు చెందిన పాములు పట్టేవారికి సమాచారం ఇవ్వడంతో వచ్చి పామును తీసుకెళ్లినట్లు చెప్పారు.



జాతర ఏర్పాట్లపై జాప్యం

ఐనవోలు: ఐనవోలు శ్రీమల్లికార్జునస్వామి జాతర బ్రహ్మోత్సవాలకు కేవలం ఆరు రోజులే ఉన్నాయని, ఇప్పటికీ ఏర్పాట్లపై అధికారులు జాప్యం వహిస్తున్నారని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వడిచర్ల శ్రీనివాస్ అన్నారు. శనివారం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆలయాన్ని సందర్శించారు. శ్రీనివాస్ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలు దగ్గర పడుతున్నా భక్తులకు కల్పించే సౌకర్యాలపై ఎలాంటి పురోగతి లేదన్నారు. ఇప్పటికైనా పాలకమండలి, అధికారులు సమన్వయంతో పనులు పూర్తి చేయాలని డిమాండ్‌చేశారు. నాయకులు మహేందర్, ఎండీ.రఫీ, ప్రభాకర్, బాబు, ఆనందం, రాజు తదితరులు ఉన్నారు.



ఆలయ ప్రాంగణంలో మురుగును పరిశీలిస్తున్న నాయకులు

‘ప్రతిపక్ష నేతలను కించపర్చడం తగదు’

వరంగల్: ‘గడ్డాలు పెంచితే ముఖ్యమంత్రులు కారని.. సన్యాసులవుతారని పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని ఉద్దేశించి మాట్లాడి అవమానపర్చడం మంత్రి కేటీఆర్ అవివేకానికి నిదర్శనమని గ్రేటర్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి అన్నారు. దేశాయిపేటలో 15వ డివిజన్ అధ్యక్షుడు బొట్ల ప్రసాద్ ఇంట్లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో విజయం సాధించి కాంగ్రెస్ అధికారంలోకి వస్తే సీఎం కేసీఆర్ రాజకీయ సన్యాసం చేయడమే కాకుండా ముక్కు నేలకు రాస్తాడా అని సవాల్ విసిరారు. ఏఎంసీ మాజీ చైర్మన్ మంద వినోద్‌కుమార్, అయూబ్‌ఖాన్, కొత్తపెల్లి శ్రీనివాస్, పొలుమారి విజయ్, సదానందం, జన్ను రవి, బొట్ల ప్రసాద్, గిన్నారపు రాజు, ఆదాం, ప్రమీల, వినోద, కళావతి తదితరులు పాల్గొన్నారు.

యువత చేతిలో దేశ భవిష్యత్

ఐనవోలు: దేశ భవిష్యత్ యువత చేతిలో ఉందని కేయూ ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ జ్యోతి అన్నారు. ఐనవోలు మండలం వనమాల కనపర్తి గ్రామంలో హన్మకొండ ఒకేషనల్ కళాశాల విద్యార్థులు ఎన్‌ఎస్‌ఎస్ శిబిరం నిర్వహిస్తున్నారు. శనివారం రెండవ రోజు గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేపట్టారు. అంతకుముందు ఏర్పాటు చేసిన సమావేశంలో జ్యోతి పాల్గొని మాట్లాడారు. ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ప్రవీణ్‌కుమార్, ఎం సమ్మయ్య, వార్డు సభ్యులు రిపికరాజ్‌కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు పాటుపడదాం

ఖిలా వరంగల్: పర్యావరణ పరిరక్షణ కోసం అందరూ ఏకమవుదామని ఎర్రబెల్లి రేణుకాప్రదీప్‌రావు పిలుపునిచ్చారు. శనివారం పడమరకోటలోని ముదిరాజ్ భవనంలో పర్యావరణ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణపై పలు పాఠశాలల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఆమె హాజరై మాట్లాడారు. అంతకు నూతన సంవత్సర క్యాలండర్‌ను ఆవిష్కరించారు. కందిమల్ల మహేష్, తీగల అమర్‌గౌడ్, నందు, నాగరాజు, చాంద్‌పాషా, సతీష్, క్రాంతి, ప్రవీణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

వరంగల్ చౌరస్తా: ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్య, సౌకర్యాలు విద్యార్థులకు లభిస్తోందని 26వ డివిజన్ కార్పొరేటర్ గుండా ప్రకాష్‌రావు అన్నారు. శనివారం మట్టెవాడలోని ఇస్లామియా ఎయిడెడ్ పాఠశాలలో మరుగుదొడ్ల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. డీఈ రవీందర్, ఏఈ సౌజన్య తదితరులున్నారు.

పశువులకు గాలికుంటు టీకా వేయించాలి

ఖిలా వరంగల్: పశువులకు గాలికుంటు వ్యాధులు రాకుండా నివారణ కోసం టీకాలు వేయించాలని స్థానిక కార్పొరేటర్ బిల్లా కవిత సూచించారు. శనివారం వరంగల్ 4వ డివిజన్ తూర్పుకోట పశువైవైద్యశాలలో డాక్టర్ శ్రీశైలం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఆమె హాజరై పశువుల టీకా కార్యక్రమాన్ని ప్రారంభించారు.

మాజీ ప్రజాప్రతినిధులను ఆదుకోవాలి

వరంగల్: స్థానిక సంస్థలకు చెందిన మాజీ ప్రజాప్రతినిధులను ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ సర్పంచ్, ఎంపీటీసీ, కౌన్సిలర్ల యునైటెడ్ ఫోరం రాష్ట్ర నాయకురాలు దార సుహాసిని డిమాండ్ చేశారు. కొత్తవాడలోని అమరవీరుల స్థూపం వద్ద శనివారం ఫోరం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ ఝెలుగం వీరస్వామి మాట్లాడుతూ స్థానిక సంస్థల మాజీ ప్రజాప్రతినిధులకు నెలకు రూ.12వేల పెన్షన్, డబుల్ బెడ్‌రూం ఇళ్లు, ఉచిత బస్‌పాస్‌లు, హెల్త్‌కార్డులు, ప్రమాదబీమాను వెంటనే అమలు చేసేందుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయాలన్నారు. మాజీ కౌన్సిలర్లు పూర్ణప్రసాద్, మణిగోపాల్, మాజీ కార్పొరేటర్లు రవి, రోకుల భాస్కర్, తత్తెర లక్ష్మణ్, జన్ను ఎలిజబెత్, దామెర సర్వేష్, ఝెలుగం చిన్నభద్రయ్య, బస్వరాజు కుమారస్వామి, జన్ను ఆరోహన్ పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

క్యాలెండర్ ఆవిష్కరణ

కరీమాబాద్: నగరంలోని అండర్ రైల్వేగేట్ ప్రాంతానికి చెందిన శివకృష్ణ రూపొందించిన క్యాలెండర్‌ను శనివారం ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు ఆవిష్కరించారు. కార్యక్రమంలో నల్గొండ రమేష్, టి.రమేష్, వేణు పాల్గొన్నారు.

సామాజిక న్యాయం కోసం మద్దతు నివ్వాలి..

కాశిబుగ్గ: టీమాస్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో సామాజిక న్యాయం అమలు కోసం అర్బన్ జిల్లా పరిధిలో చేస్తున్న ప్రజా ఉద్యమానికి అన్ని వర్గాల ప్రజలు, మేధావులు, విద్యార్థి నాయకులు మద్దతు ఇవ్వాలని ప్రజాసంఘాల నాయకుడు దుర్గయ్య పిలుపునిచ్చారు. టీమాస్ ఆధ్వర్యంలో జరిగే పలు కార్యక్రమాలకు సహకరించాలని కోరారు.

ఉర్సులో టీమాస్ సర్వే

కరీమాబాద్: నగరంలోని 22వ డివిజన్ ఉర్సు చౌక్‌లో శనివారం టీమాస్ సర్వే నిర్వహించారు. టీమాస్ సభ్యులు స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. ఈసందర్భంగా ప్రజా ప్రతినిధులు, అధికారులు మైనార్టీల కాలనీలను చిన్నచూపు చూస్తున్నారని ఆరోపించారు.

బీమా సౌకర్యం కల్పించాలి

వరంగల్: చేనేత కార్మికులందరికీ ఉచిత బీమా పాలసీలు అందించాలని వీవర్స్ ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సురేష్ అన్నారు. ‘మగ్గం వద్దకే మనం’ అనే కార్యక్రమంలో భాగంగా ఆయన కొత్తవాడ చేనేత కార్మికుల మధ్య జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. చేనేత కార్మికులందరికీ ఇన్స్యూరెన్స్, హెల్త్‌కార్డులు, 35 కేజీల బియ్యం, డబుల్ బెడ్‌రూం ఇళ్లు అందించాలని ప్రభుత్వాన్ని కోరతామన్నారు.

స్వచ్ఛ సర్వేక్షణ్‌పై అవగాహన

కాశిబుగ్గ: వరంగల్ 9వ డివిజన్ దయానందకాలనీ పరిశుభ్రత, పచ్చదనంలో పలుమార్లు నగరపాలక సంస్థ, కలెక్టర్ చేతుల మీదుగా అవార్డులు తీసుకుందని, ఆ స్వచ్ఛతను అలాగే కాపాడుకుంటామని కాలనీ అధ్యక్షుడు మీసాల ప్రకాష్ తెలిపారు. దయానందకాలనీలో స్థానిక శానిటరీ ఇన్‌స్పెక్టర్ బిర్రు శ్రీనివాస్ ముఖ్య అతిథిగా, ప్రకాష్ అధ్యక్షతన శనివారం స్వచ్ఛ సర్వేక్షణ్‌పై అవగాహన కల్పించారు.

ఆర్‌ఎంపీ, పీఎంపీల మహాసభకు తరలిరావాలి

కాశిబుగ్గ: రాష్ట్ర ఆర్‌ఎంపీ, పీఎంపీ, వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అర్బన్ జిల్లా ప్రథమ మహాసభకు ఆర్‌ఎంపీ, పీఎంపీలు విధిగా హాజరుకావాలని గ్రేటర్ వరంగల్ పట్టణ అధ్యక్షుడు డాక్టర్ మామిడి ఈశ్వరయ్య తెలిపారు. చింతగట్టులోని కేఎల్‌ఎన్ కన్వెన్షన్‌హాల్లో సమావేశాన్ని నిర్వహిస్తున్నామన్నారు.

గుమస్తాల సమస్యల పరిష్కారానికి కృషి

వరంగల్ సిటీ: గుమస్తాల ప్రధాన సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని మార్కెట్ చైర్మన్ ధర్మరాజు తెలిపారు. ఇటీవల అకాలంగా సీనియర్ గుమస్తా విజయ్‌కుమార్ మృతిచెందడంతో గుమస్తాల సంఘం అధ్యక్షుడు మల్లేశం అధ్యక్షతన సంతాప సభ నిర్వహించారు. గుమస్తాలకు మార్కెట్ కమిటీ, ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం అందేలా మంత్రి హరీష్‌రావుతో మాట్లాడుతానని తెలిపారు.

• హన్మకొండ: 9705346426, • నయీంనగర్ 8519982656, • హన్మకొండ అర్బన్: 9849450494, • కాజీపేట : 9705346409,
• కేయూక్యాంపస్: 9705346414, • కాజీపేట రూరల్ : 9705346422, • కాజీపేట అర్బన్ : 9550555808,
• హన్మకొండ కల్చరల్: 7386884414, • న్యూశాయంపేట: 9912217668, • హన్మకొండ చౌరస్తా/స్పోర్ట్స్: 9949835990

PUBLIC DEMAND



లేబర్ల పొట్టకొడుతున్నారు

కాజీపేట రూరల్: రైల్వే విభాగాల్లో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న కార్మికులు తీవ్ర అన్యాయానికి గురవుతున్నారు. కాంట్రాక్టర్లు కార్మికులకు మినిమం వేజ్‌బోర్డు ప్రకారం చెల్లించాల్సిన వేతనాల్లో గండి కొడుతున్నారు. వారికి వచ్చే వేతనం వేరు.. ఇచ్చే వేతనం వేరుగా ఉంటోంది. అధికారులు పట్టించుకోవాలి.

– డి.రాజ్‌కుమార్, రైల్వే సంఘ్ నాయకుడు

అధికారులు పట్టించుకోవాలి

రైల్వే శాఖలో పలు విభాగాల్లో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్‌లో పనిచేస్తున్న తాత్కాలిక కార్మికుల సమస్యలను, డిమాండ్లను లేబర్ కమిషనర్ పట్టించుకొని వారి సమస్యలను పరిష్కరించలి. కనీస వేతనాల బోర్డు ప్రకారం కాంట్రాక్ట్ లేబర్స్‌కు నిర్ణయించిన వేతనాలు చెల్లించేలా అధికారులు చర్యలు తీసుకోవాలి.

– ఎన్.సదానందం, రైల్వేమజ్దూర్ యూనియన్ నాయకుడు



మా డివిజన్.. మా సమస్యలు



కిషన్‌పురలో శిథిలావస్థలో ఉన్న సైడ్ డ్రైయినేజీ

హన్మకొండ చౌరస్తా: వరంగల్ మహానగర పాలక సంస్థ పరిధిలోని 40వ డివిజన్‌లో సమస్యలు తిష్టవేశాయి. డివిజన్‌లోని లష్కర్‌బజార్, కిషన్‌పుర, ఈద్గా, టైలర్‌స్ట్రీట్, కమ్మరివాడ, కుమార్‌పల్లి పాలజెండా లేన్, బొమ్మల వేపచెట్టు, జంగా భద్రయ్య, కుమార్‌పల్లి మార్కెట్ రోడ్ వీధి తదితర ప్రాంతాల్లో అంతర్గత రోడ్లు, సైడ్ డ్రెయినేజీలు అధ్వానంగా మారాయి. అంతర్గత పైపు లైన్ లీకేజీలు షరా మామూలే.

ప్రధాన సమస్యలివే..

- మరో ఆటోనగర్‌గా పేరొందిన కమ్మరివాడలో అంతర్గత రోడ్లు అధ్వానంగా మారాయి. మర్కజీ ఉన్నత పాఠశాల నుంచి కమ్మరివాడకు వెళ్లే మూలమలుపు గుంతలు పడి ప్రమాదకరంగా మారింది.
- దాదాపు రెండు దశాబ్దాల క్రితం వేసిన టైలర్ స్ట్రీట్ రోడ్డు కంకరతేలడంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతోంది.
- మర్కజీ సెంటర్ నుంచి కొత్తూరు మీదుగా కేయూ బైపాస్ రోడ్డు వరకు తలపెట్టిన రోడ్డు, అండర్‌గ్రౌండ్ పైపులైన్ పనులు రెండేళ్లు గడుస్తున్నా పూర్తికాకపోవడంతో స్థానికులు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు.
- కుమార్‌పల్లి మార్కెట్ రోడ్డు గుంతలుపడి ఇరుకుగా మారడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి.
- డివిజన్‌లో పలుచోట్ల మున్సిపల్ పైపులైన్ లీకేజీలు, అస్తవ్యస్తమైన డ్రెయినేజీ వ్యవస్థతో తాగునీరు కలుషితమవుతోంది.

రూ.1.50 కోట్లతో అభివృద్ధి పనులు చేశా..



కార్పొరేటర్‌గా ఎన్నికైన 21 నెలల వ్యవధిలో ఇప్పటి వరకు రూ.1.50 కోట్లతో డివిజన్‌లో అభివృద్ధి పనులు చేశాం.డివిజన్‌లో అధిక శాతం రోడ్లు, డ్రెయినేజీలు చాలా పురాతనమైనవి ఉన్నాయి. వాటిని గుర్తించి కొత్తవి నిర్మించాం. మరో రూ.50 లక్షల నిధుల కోసం కార్పొరేషన్‌కు ప్రతిపాదనలు అందించాం. ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ ప్రత్యేక శ్రద్ధ, ఆయన సహకారంతో ఆదర్శవంతమైన, సమస్యలు లేని డివిజన్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తాను.

- మిర్యాల్‌కార్ దేవేందర్, 40వ డివిజన్ కార్పొరేటర్

‘స్వచ్ఛ’ సంకల్పకులు

- ఆరోగ్య సమాజ నిర్మాణానికి ప్రచారం
- 15 రోజులకోసారి వాడల్లో సేవలు
- మన్ననలు అందుకుంటున్న కరీమాబాద్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

కరీమాబాద్: ‘ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం.. దేశాభివృద్ధికి మూలం’ అనే నినాదంతో ముందుకు సాగుతున్నారు.. నగరంలోని కరీమాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు. జాతిపిత మహాత్ముడి ఆశయ సాధనే ధ్యేయంగా స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని ప్రతి 15 రోజులకోసారి పాఠశాల సమీపంలోని పలు కాలనీలు, వాడల్లో నిర్వహిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. ప్రజలు కూడా విద్యార్థులిచ్చే సూచనలను పాటిస్తున్నారు. ఇందుకు ప్రధానోపాధ్యాయులు ఉపాకర్‌రెడ్డి, ఎన్‌సీసీ కేర్ టేకర్ శోభారాణి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కార్పొరేటర్ ఎంతో సహకరిస్తున్నారు.

వాడవాడలా అవగాహన..

పాఠశాల విద్యార్థులు స్వచ్ఛ పక్వాడాలో భాగంగా 15 రోజులకోసారి సమీపంలోని నానమియాతోట, డీకే నగర్, బీఆర్ నగర్, రాజీవ్‌నగర్ కాలనీ, బీరన్నకుంట తదితర ప్రాంతాల్లోని వాడల్లో చెత్తాచెదారం లేకుండా రోడ్లు, డ్రెయినేజీలు శుభ్రంచేయడం, పరిసరాల పరిశుభ్రత, బహిరంగ మల మూత్ర విసర్జన వల్ల కలిగే సమస్యల గురించి వివరిస్తున్నారు. తడి పొడి చెత్త డబ్బాల వినియోగం, సేవ్ వాటర్, సేవ్ విద్యుత్‌తో పాటు రోడ్డు భద్రతపై కూడా విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రజల్లో చైతన్యం కలిగిస్తున్నారు.



చెత్త బుట్టలను పంపిణీ చేస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు (ఇన్‌సెట్‌లో) చెత్త ఊడుస్తున్న దృశ్యం



SUNDAY Special

ఆరోగ్యవంతమైన సమాజం కోసం..



మన చుట్టూ ఉన్న పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే మనం ఆరోగ్యంగా ఉంటామని ప్రజలకు చెబుతూ వారిలో చైతన్యం కలిగిస్తున్నాం. బాధ్యతగా అందరూ పరిశుభ్రతపై శ్రద్ధ తీసుకునేలా గుర్తు చేస్తున్నాం.

– కె.అంబిక, విద్యార్థిని

పదిహేను రోజులకోసారి..



మేం చదువుతో పాటు సమీప కాలనీలో 15 రోజులకోసారి సేవా కార్యక్రమాలు చేస్తున్నాం. కాలనీవాసులు కూడా మేం చెప్పే ప్రతి మాటను వింటూ పాటిస్తున్నారు. ఉపాధ్యాయులు మమ్మల్ని ఎంతో ప్రోత్సహిస్తున్నారు.

– ఎస్.సౌజన్య, విద్యార్థిని

బాధ్యతను గుర్తు చేస్తున్నాం..



విద్యార్థులకు బయట ప్రపంచం తీరును పరిచయం చేస్తున్నాం. ప్రజలకు మంచి విషయాలపై అవగాహన పెంచేలా విద్యార్థులను ప్రోత్సహిస్తున్నాం. ప్రజలకు వారి సామాజిక బాధ్యతను గుర్తు చేసి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నాం.

– ఉపాకర్‌రెడ్డి, హెచ్‌ఎం, కరీమాబాద్ ప్రభుత్వ పాఠశాల

విద్యార్థుల ద్వారా చైతన్యం..



ప్రజల్లో చైతన్యం కలిగించడానికి పాఠశాలలోని విద్యార్థులు, ఎన్‌సీసీ కేడెట్స్‌తో వాడవాడలా స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. ఆరోగ్యంతో పాటు వాటర్, విద్యుత్ ఆదా, రోడ్డు భద్రతపై అవగాహన కలిగిస్తున్నారు.

– శోభారాణి, ఎన్‌సీసీ కేర్ టేకర్

శ్వేతార్కుడికి నిత్య కల్యాణ వేడుకలు

కాజీపేట: కాజీపేట శ్వేతార్కమూలగణపతి దేవాలయంలో శనివారం పండితుల మంత్రోచ్ఛరణల మధ్య బుద్ధి, సిద్ధి సమేత ఆదిగణపతికి నిత్యకళ్యాణ మహోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఆలయ వైదిక కార్యక్రమాల నిర్వహకులు రాధాకృష్ణశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు సాగాయి. కళ్యాణం అనంతరం కాజీపేటలోని పుర వీధుల్లో ఉత్సవ విగ్రహాలను ప్రత్యేక పల్లాకిలో ఊరేగించారు. ఈ వేడుకల్లో కార్పొరేటర్లు రమ, మౌనిక, కాంగ్రెస్ నాయకులు రవీందర్‌యాదవ్, చరణ్‌రెడ్డి, శ్రీనివాస్, ఆలయ మేనేజర్ రవి, మణిదీప్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.



శ్వేతార్కుడికి ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు



ఉప ఎన్నికలో డబ్బు, మద్యం పంచొద్దు

హన్మకొండ: 44వ డివిజన్‌కు జరుగుతున్న ఉప ఎన్నికల్లో డబ్బు, మద్యం పంచొద్దని పౌర సంఘాల జేపీసీ గౌరవ అధ్యక్షుడు కూరపాటి వెంకటనారాయణ అన్నారు. శనివారం హన్మకొండ బాలసముద్రంలో జరిగిన సమావేశంలో వెంకటనారాయణ మాట్లాడారు. జేపీసీ కన్వీనర్ తిరునహరి శేషు, చైర్మన్ పుల్లూరు సుధాకర్, సురేందర్, జి.యాదగిరి, భద్రుడు, జనార్దన్, కల్లూరి పవన్, దామెరుప్పుల సతీష్, శ్రీకాంత్, అజయ్ పాల్గొన్నారు.

నలుగురు రౌడీషీటర్ల బైండోవర్

మడికొండ: గ్రేటర్ వరంగల్‌లో జరుగనున్న 44వ డివిజన్ కార్పొరేటర్ ఉప ఎన్నిక దృష్ట్యా.. ముందు జాగ్రత్త చర్యగా నలుగురు రౌడీషీటర్లను శనివారం బైండోవర్ చేశారు. మడికొండ పోలీస్‌స్టేషన్ పరిధిలోని వల్లేపు శ్రీకాంత్, శ్రీకాంత్, శ్రీనివాస్, సత్యనారాయణ అనే వ్యక్తులను కాజీపేట తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు సీఐ తెలిపారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

కేయూ క్యాంపస్: విద్యతోపాటు విద్యార్థులు క్రీడల్లో రాణించాలని కాకతీయ యూనివర్సిటీ పోలీస్‌స్టేషన్ సీఐ సతీష్ సూచించారు. ఏబీవీపీ ఆధ్వర్యంలో నైపుణ్య అనే కార్యక్రమంలో భాగంగా ఇంజనీరింగ్ కళాశాలల విద్యార్థులకు శనివారం కేయూ మైదానంలో క్రికెట్ పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఏబీవీపీ నైపుణ్య కన్వీనర్ కె అరవింద్, ఏబీవీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావుల కృష్ణ, బాధ్యులు నరేందర్, ప్రవీణ్, రాంబాబు, రాకేష్ పాల్గొన్నారు.

గీత కార్మికుడికి తీవ్ర గాయాలు

మడికొండ: ప్రమాదవశాత్తూ తాటి చెట్టుపై నుంచి పడిన గీత కార్మికుడికి తీవ్ర గాయాలైన సంఘటన రాంపూర్ శివారులో జరిగింది. స్థానికుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన గడ్డం రవీందర్ శనివారం ఉదయం కల్లు గీసేందుకు తాటి చెట్టు ఎక్కాడు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు జారి కింద పడిపోయాడు. దీతో అతడి కుడి కాలు, ఎడమ చెయ్యి విరిగింది. వెంటనే చికిత్స నిమిత్తం నగరంలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.

కాంగ్రెస్ 58వ డివిజన్ ఉపాధ్యక్షుడిగా రమేష్

భీమారం: కాంగ్రెస్ 58వ డివిజన్ ఉపాధ్యక్షుడిగా పెగడపల్లికి చెందిన సంగోజు రమేష్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

ఉద్యమకారులు బయోడేటా అందించాలి

హసన్‌పర్తి: తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులు బయోడేటాను అందించాలని సంఘం జిల్లా కమిటీ సభ్యుడు చంద్రమోహన్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఉద్యమంలో పాల్గొన్న వారికి ఉద్యోగాలు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలు, బ్యాంక్‌లతో ప్రమేయం లేకుండా రూ.10 లక్షల వరకు రుణాలు అందించాలని కోరనున్నట్లు చెప్పారు.

వృద్ధులకు పండ్ల పంపిణీ



వృద్ధులకు పండ్లను పంపిణీ చేస్తున్న దృశ్యం

మడికొండ: కాజీపేట బాలాజీనగర్‌లోని అమ్మ అనాథ వృద్ధాశ్రమంలో శనివారం హన్మకొండకు చెందిన సుప్రియ హెల్పింగ్ హ్యాండ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వాగ్దేవి కాలేజీకి చెందిన విద్యార్థులు దుస్తులు, పండ్లను పంపిణీ చేశారు. ఫౌండేషన్ సభ్యులు లవణ్, సాగర్, మహేశ్, రమేశ్, వంశీ, శివకుమార్, గణేష్, శివుడు, సతీష్, అభిలాష్, రణధీర్, లెక్చరర్లు ఉన్నారు.

భూనిర్వాసితుల ఆందోళన

- ఔటర్ రింగ్ రోడ్డు పనుల నిలిపివేత
- న్యాయం చేయాలని డిమాండ్



భూనిర్వాసితుల వివరాలను పరిశీలిస్తున్న ఇన్‌స్పెక్టర్

మడికొండ: జాతీయ రహదారి నిర్మాణంలో తమ భూములు కోల్పోయినందుకుగాను తమకు నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ భూనిర్వసితులు డిమాండ్‌చేశారు. మడికొండ గ్రామానికి చెందిన సర్వే నంబర్ 1920లో గల భూమిలో నుంచి ఔటర్ రింగ్ రోడ్డు పనులు చేపడుతుండగా భూనిర్వాసితులు అక్కడికి చేరుకుని నిరసన తెలిపారు. మడికొండ ఇన్‌స్పెక్టర్ సంతోష్‌కుమార్ సంఘటనా స్థలానికి చేరుకుని కాజీపేట తహసీల్దార్‌కు సమాచారం అందించారు. అధికారులను సంప్రదించి నష్టపరిహారంగానీ, భూమి గానీ ఇచ్చేలా మాట్లాడుకోవాలని తహసీల్దార్ సూచించినట్లు ఇన్‌స్పెక్టర్ సంతోష్‌కుమార్ తెలిపారు.

ఎమ్మెల్యేలను నియోజకవర్గాల్లో తిరుగనివ్వం

హసన్‌పర్తి: ఎస్సీ వర్గీకరణ కోసం అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లని పక్షంలో ఎమ్మెల్యేలు, ఎంపీలను నియోజకవర్గాల్లో తిరుగనివ్వబోమని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు ఆరెపల్లి పవన్ హెచ్చరించారు. ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన దీక్ష శనివారం నాలుగో రోజుకు చేరుకుంది. ఈసందర్భంగా పవన్ దీక్షా శిబిరాన్ని సందర్శించి సంఘీభావం ప్రకటించారు. నాయకులు దుర్గాప్రసాద్, భిక్షపతి, కర్ణాకర్, అశోక్, పవన్‌కళ్యాణ్, నిర్మల, రాణి, సునీత, దుర్గారాం, రవీందర్ పాల్గొన్నారు.



దీక్ష చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

అనాథల నడుమ పుట్టినరోజు వేడుకలు



అనాథాశ్రమంలో బర్త్‌డే జరుపుకుంటున్న సంతోష్

హన్మకొండ: పదకొండేళ్లుగా అనాథాశ్రమం, వృద్ధాశ్రమంలో పుట్టినరోజు జరుపుకుంటున్నారు సులక్ష్య సేవా సమితి అధ్యక్షుడు మండువ సంతోష్. శనివారం హన్మకొండ వడ్డేపల్లిలోని ఒయాసిస్ అనాథాశ్రమంలో, హంటర్ రోడ్డులోని ఏకశిలా వృద్ధాశ్రమంలో సంతోష్ బర్త్‌డే వేడుకలు జరుపుకున్నారు. అనాథ పిల్లలతో కలిసి కేక్ కట్ చేశారు. అన్నదానం చేసి పుస్తకాలు పంచారు. స్నేహితులతో కలిసి వాటర్ ఫిల్టర్ అందించారు. సులక్ష్య సేవా సమితి సభ్యులు రంజిత్, విక్రం, ఆకాష్, వినయ్, కార్తీక్, ఆశ్రమ నిర్వాహకులు ఉన్నారు.

శ్వేతాబాయికి బంజార ఐక్య వేదిక నాయకుల నివాళి

హన్మకొండ: మలిదశ తెలంగాణ ఉద్యమంలో రాష్ట్ర ఏర్పాటుకై బలిదానం చేసుకున్న నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలం అంకెన గ్రామానికి చెందిన ధరావత్ శ్వేతాబాయికి లంబాడ ఐక్య వేదిక నాయకులు శనివారం హన్మకొండలోని అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించారు. బంజార రచయితల సంఘం రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ జాటోత్ రాజారాం, నాయకులు జాను నాయక్, మహేందర్, మోహన్, రతన్‌నాయక్, జవహర్‌లాల్, వినయ్, నవీన్ నాయక్ నివాళులర్పించారు.



శ్వేతాబాయికి నివాళులర్పిస్తున్న ఐక్య వేదిక నాయకులు

సామాజిక న్యాయం కోసం ఉద్యమాలు

హసన్‌పర్తి: సామాజిక న్యాయం కోసం ఉద్యమాలను ఉధృతం చేయాలని టీమాస్ స్టీరింగ్ కమిటీ సభ్యుడు సారంగపల్లి వాసుదేవారెడ్డి పిలుపునిచ్చారు. హసన్‌పర్తి మండల కేంద్రంలో శనివారం టీ–మాస్ ఆధ్వర్యంలో జరిగిన రౌండ్ టెబుల్ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. కేసీఆర్ సర్కార్ హామీలే తప్ప అమలు మాత్రం శూన్యమని పేర్కొన్నారు. టీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీలకు ప్రత్యామ్నాయంగా జనవరి 25న దళిత బహుజన లెఫ్ట్ ఫ్రంట్(డీబీఎల్ఎఫ్)ను ఏర్పాటు చేస్తున్నట్లు టీమాస్ సభ్యుడు రాగుల రమేష్ ప్రకటించారు. గుమ్మడిరాములు, శీలం సారయ్య, కనకం యాదగిరి, పోతరాజు లక్ష్మీనారాయణ, గోపరాజు మొగిలి, శేఖర్, మేకల శంకర్, వల్లా గంగాధర్, పుల్లా అశోక్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వాసుదేవరెడ్డి

న్యూస్ బాక్స్

ఆదర్శ డివిజన్‌లో అన్నీ సమస్యలే..



శ్మశాన వాటికను పరిశీలిస్తున్న టీమాస్ ఫోరం నాయకులు

హన్మకొండ: వరంగల్ మహానగర పాలక సంస్థలో ఆదర్శ డివిజన్‌గా ప్రకటించిన 47వ డివిజన్‌లో అన్నీ సమస్యలేనని టీమాస్ ఫోరం జిల్లా నాయకుడు భానునాయక్ తెలిపారు. టీమాస్ ఫోరం ప్రతినిధి బృందం శనివారం 47వ డివిజన్‌లో పర్యటించి సమస్యలు, ప్రభుత్వ పథకాల అమలును అధ్యయనం చేశారు. డివిజన్‌లోని సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు. నాయకులు లింగమూర్తి, రాజు, మల్లయ్య, సోమయ్య, బాలమ్మ, తదితరులున్నారు.

విద్యార్థులు ఇష్టపడి చదవాలి

మడికొండ: విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నతస్థాయిలో నిలవాలని ఉల్లాస్ ట్రస్ట్ సభ్యుడు పీఎల్.నరేందర్ పేర్కొన్నారు. శనివారం మడికొండ, కాజీపేట సోమిడి ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 40 మంది పేద విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.1000 చొప్పున చెక్కులను అందజేశారు. పులి శ్రీనివాస్, హెచ్ఎం శ్రీహరి, జయరాజ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రగ్గుల పంపిణీ



రగ్గులు పంపిణీ చేస్తున్న దృశ్యం

జులైవాడ: ప్రశాంత్‌నగర్‌లోని సహృదయ అనాథ, వృద్ధాశ్రమం నిర్వాహకురాలు యాకూబీ ఆధ్వర్యంలో శనివారం జులైవాడ నాగేంద్రనగర్‌లో వృద్ధులకు రగ్గులు పంపిణీ చేశారు. యాకూబీ మాట్లాడుతూ హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ న్యాయవాది ఎం.సుబ్బారెడ్డి సహకారంతో రగ్గులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. సత్తార్, షేక్ తాజోద్దీన్, ప్రమీల, లక్ష్మి ఉన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

కాజీపేట: సోమిడి రాధాకృష్ణుల దేవాలయం ఆవరణలో శనివారం యాదవ్ సహకార పరపతి సంఘం నూతన క్యాలెండర్‌ను సంఘం అధ్యక్షుడు జక్కుల రవీందర్ యాదవ్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షుడు తిరుపతి, వీరాస్వామి, కుమార్, కిరణ్, రాజు, కుమార్, బుచ్చయ్య పాల్గొన్నారు.

ప్రతీ మండలంలో గోదాంలు

హసన్‌పర్తి: ప్రతీ మండలంలో ధాన్యం నిల్వ గోదాంలు నిర్మించినట్లు గూడెప్పాడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ బండి రజినీకుమార్ అన్నారు. 55వ డివిజన్ మునిపల్లిలో ప్రారంభానికి సిద్ధంగా ఉన్న గోదాంను శనివారం ఆయన పరిశీలించారు.